ఛత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో సోమవారం చత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు చత్రపతి భవనం వద్దగల శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. చత్రపతి శివాజీ మార్గంలో ప్రతి పౌరుడు నడవాలన్నారు. చత్రపతి శివాజీ ఆశయాల ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అరే సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోలే బీక్యాజీ, ఆసిఫాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగపురి మారుతి, ఆత్మ చైర్మన్ కురటకార్ రమేష్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతి, మండల అధ్యక్షుడు గెడేకర్ సంతోష్, నాయకులు కోలే బిజ్జు, మనోహర్, బాబురావు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

1

మంగళవారం 04 ఏప్రిల్ 2023

కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నస్పూర్

కన్వీన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధు తెలిపారు. సోమవారం డ్రైవర్ల రిలే దీక్ష సందర్భంగా డిమాండ్లను అమలు చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అకారణంగా డ్రైవర్లను తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని నెల నుండి నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని ఇప్పటికీ పరిష్కరించలేదని, ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి దూలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్రం మెడలు వంచిన రైతు పోరాటం : ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచారని ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ అన్నారు. మండలంలోని అంకోలి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కేంద్రం వైఫల్యాలను ప్రజల ముందుంచాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దేశవ్యాప్త ఆదరణ లభిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజెప్పాలని, ఇందులో కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు ద్వారా ఇప్పటికే రూ.68 వేల కోట్లు పెట్టుబడి సహాయాన్ని అందించామని గుర్తు చేశారు. త్వరలో ఆదివాసుల పోడు భూములకు హక్కు పత్రాలను కూడా సీఎం కేసీఆర్ అందించనున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీ గోడం నగేష్, మార్కెట్ కమిటి చైర్మన్ కుమ్ర విజలయక్ష్మి రాజు, ఎంపీపీ గండ్రత్ రమేష్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, వైస్ ఎంపీపీ జంగు పటేల్, ఎంపీటీసీ జంగు బాపు, సర్పంచులు మడావి లక్ష్మి, కుమ్ర లక్ష్మి, కుర్ర లక్ష్మి, విలాస్, భూమన్న, బీఆర్ఎస్ నాయకులు సెవ్వ జగదీష్ యాదవ్, గంగయ్య, రమణ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఉట్నూర్

విద్యార్థుల సౌకర్యార్థం నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం కిష్టన్న అన్నారు. సోమవారం టీఏజీఎస్ అధ్యర్యంలో స్వాతంత్ర పోరాట యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా గిరిజన గురుకుల బాలికల డీగ్రీ కళాశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి పీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్రం కిష్టన్న మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలే కాకుండా పదవ తరగతి టాలెంట్ టెస్టులు, సాంస్కృతిక కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, సదస్సులు లాంటివి నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు దంతన్‌పల్లి, శ్యాంపూర్ పీహెచ్‌సీ వైద్యులు అనురాధ, సందీప్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెస్రం రాజు, జిల్లా కార్యదర్శి బైరి సోమేష్, బాలికల కన్వీనర్ మెస్రం నర్మద, జిల్లా నాయకులు రాము, చిన్ను, నరేష్, నగేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యాన్ని నివారించాలని వినతి



నవతెలంగాణ-జైపూర్

శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గని ప్రాజెక్టు-2 విస్తరణ పనులు, ఓవర్ బర్డెన్ తొలగింపు కోసం చేపడుతున్న బ్లాస్టింగ్‌తో శబ్ద, వాయు కాలుష్యాన్ని తట్టుకోడం కష్టంగా మారిందని రామారావుపేట్ గ్రామ పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో పాటు జైపూర్ ఏసీపీ నరేందర్, శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జీఎం సంజీవరెడ్డి, తహసీల్దార్ మోహన్‌రెడ్డిని కలిసి సమస్యకు పరిష్కారం చూపించాలని కోరారు. శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గని విస్తరణ క్రమంలో కొనసాగుతున్న పనులతో వాయు, ధ్వని కాలుష్యంతో అనారోగ్యానికి గురి కావల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలల క్రితం ప్రారంభించిన శ్రీరాంపూర్ ఓసీ-2 ఓవర్ బర్డెన్ డంపింగ్ పనులతో ప్రధానంగా అశోక్‌నగర్ కాలనీ వాసులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఓసీ విస్తరణ పనులతో విపరీతంగా వెలువడుతున్న దుమ్మూ ధూళీతో అతి సమీపంలో గల అశోక్‌నగర్ కాలనీవాసులకు ఇబ్బందిగా మారిందన్నారు. భారీ పేలుళ్ల కారణంగా ఇండ్లు పగుళ్ళ తేలుతున్నాయన్నారు. బ్లాస్టింగులు రాత్రి పూట పూర్తిగా నిలిపివేయాలని, పగటి పూట శబ్ద నియంత్రణతో పూడిన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జనజీవనంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్న ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు-2 గని పనుల నిర్వహణపై ఇప్పటికైనా తగు విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో సర్పంచ్ నామాల సత్యవతి తిరుపతి, ఎంపీటీసీ పెద్దల బాపు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ పూదరి మల్లేశ్, జిట్ట దేవయ్యతో పాటు గ్రామస్తులు ఉన్నారు.

దండేపల్లి ఎస్సైగా ప్రసాద్

నవతెలంగాణ-దండేపల్లి

నూతన ఎస్సైగా ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన సాంబమూర్తి స్పెషల్ బ్రాంచ్ వరంగల్‌కు బదిలీపై వెళ్లారు. లక్షెట్టిపేటలో అదనపు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రివేళలో పోలీస్ పెట్రోలింగ్ పెంచుతామని, ప్రజల భద్రతపై భరోసా నిచ్చారు. గ్రామాల్లో అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, మండల ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు

సమస్యల్లో అడవి బిడ్డలు

- ఎన్నికల హామీలేవీ నెరవేర్చని బీఆర్ఎస్
- సీఎల్పీనేత మల్లు భట్టివిక్రమార్క



నవతెలంగాణ-జైపూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అడవి బిడ్డలు సమస్యలు ఎదుర్కొంటున్నారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క్ అన్నారు. సోమవారం ఆయన పాదయాత్ర భీమారం మండలం పోలంపల్లి శివారు నుండి మండలంలో ప్రవేశించింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజనులు, గిరిజనేతరులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు గుర్తించామన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏమాత్రమూ నెరవేర్చలేదని విమర్శించారు. పోడు భూముల విషయంలో సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశామని, శాసన సభలో వివిధ సందర్భాల్లో సీఎంతో ఈ విషయంలో మాట్లాడిని మాటలను గుర్తు చేశామని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని పార్టీ తరపున డిమాండ్ చేశామన్నారు. పోడు భూముల సమస్య, రుణమాఫీ, ఇండ్ల పంపిణీ, సాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగు నీటి ప్రాజెక్టులు నిర్వహణ లేకుండా పోవడం, కాలువలు నిర్మించకపోవడంతో సాగుకు నీరు సమకూర్చుకోలేని పరిస్థితి ఎదురైందని విమ్మర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ నుండి ప్రారంభించిన పాద యాత్రలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం గుర్తించామని పేర్కొన్నారు. మండల కేంద్రం మీదుగా ఎండను సైతం లెక్క చేయకుండా పాద యాత్ర పెగడపల్లి, గంగిపల్లి వరకు కొనసాగింది. భట్టి విక్రమార్క వెంట డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు, మాజీ ఎమ్మెల్యే విజయరామారావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, రఘునాథ్‌రెడ్డి, రవళిరెడ్డి, దుర్గం భాస్కర్, స్థానిక నాయకులు మహమ్మద్ ఫయాజోద్దీన్, రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఐకేపీ వీవోఏల సమ్మె నోటీసు

నవతెలంగాణ - హాజీపూర్



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న గ్రామైక్య సంఘం సహాయకులు సోమవారం నుండి సమ్మె చేపట్టారు. ఏపీఎం గడ్డం శ్రీనివాస్‌గౌడ్‌కు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు అందజేశారు. వీఏవోలకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలని, ఐడీ కార్డులు ఇవ్వాలని, జీవో నం. 58ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ రూ.3 వేల 900 వేతనంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, మహేందర్, అల్లంల చంద్రశేఖర్, శ్రీనివాస్, యశోద, రమాదేవి, లక్ష్మణ్, శారద, పద్మ, సరస్వతి, స్రవంతి, సత్తయ్య, సుమన్ జ్యోతి, సాగరిక, లక్ష్మి, లత, సుమలత, అర్చన, కమలాకర్, రజిత పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ర్యాలీ



కోటపల్లి : అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బోడెంకి చందు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చందు, మండల కార్యదర్శి కావిరి రవి మాట్లాడారు. ప్రభుత్వాల వైఫల్యాలతో పేద వాడు ఇంకా పేద వాడిగానే ఉండిపోతున్నాడన్నారు. తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట లేకుండా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన 8 సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు పేద కుటుంబాలకు ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని పేర్కొన్నారు. మండలంలో నిరుపేద కుటుంబాలు చాలా ఉన్నాయని, అర్హులైన వారికి వెంటనే ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ చెన్నూరు పట్టణ నాయకులు ఆవేజ్, మడే లక్ష్మి, బెడ్డల లింగక్క, మంచాల మధునక్క, చెన్నూరి రాజేశ్వరి, ఎనుగందుల సమ్మక్క, కుమ్మరి ఎల్లక్క, దుర్గం అమ్మక్క, కావిరి చిన్నక్క, మేకల లక్ష్మి, కొండగుర్ల లక్ష్మి, కావేరి సూర్యమాల, నవీన్ పాల్గొన్నారు.

ఈ ఏడాది ఉత్పత్తి లక్ష్యం 750లక్షల టన్నులు

- నాల్గు బొగ్గు బ్లాకులు సింగరేణికి వచ్చే అవకాశం
- మరో 800 థర్మల్ విద్యుత్ ప్లాంటు
- ఉత్పత్తి వ్యయం తగ్గింపు..ఉత్పాదకత పెంచుకోవాలి
- సింగరేణి వ్యాప్త జీఎంలతో సీఎండీ ఎన్.శ్రీధర్



నవతెలంగాణ-జైపూర్

2023-24 ఆర్థిక సంవత్సరంలో 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిపై సింగరేణి యాజమాన్యం దృష్టి సారించింది. ఇందుకోసం ఈ ఏడాదిలో మరో నాల్గు ఓపెన్‌కాస్ట్ గనులు కొత్తగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తోంది. సోమవారం సింగరేణి భవన్ నుండి ఏరియా జనరల్ మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో చరిత్రలో అత్యధికంగా 671 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 418 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించిన తీరుపై హర్షం వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఐదు ఏరియాల్లో 11 ఓసీలు, 8 భూగర్భ గనులు వంద శాతం కంటే ఎక్కువగా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినట్లు ప్రకటించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి ఇదే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. ఈ భారీ లక్ష్య సాధనలో అన్ని అనుమతులు లభించిన ఒడిశా రాష్ట్రంలోని నైనీ ఓపెన్‌కాస్ట్ గని, కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లందు ఏరియా జీకే ఓసీ విస్తరణ గని, గోలేటీ ఓసీ నుండి తీసే 104 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చాలా కీలకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వేలంలో పెట్టిన సింగరేణికి సంబంధించిన నాల్గు గనులు కూడా తిరిగి సింగరేణికే కేటాయించేందుకు సానుకూలత కన్పిస్తోందని తెలిపారు. రానున్న మూడేళ్లలో 800 లక్షల టన్నుల ఉత్పత్తి మైలురాయితో పాటు 50 వేల కోట్ల టర్నోవర్ సాధించేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతమున్న 1200 మెగావాట్లా థర్మల్ విద్యుత్ ప్లాంట్‌తో పాటు మరో 800 మెగావాట్లా థర్మల్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభించడానికి యాజమాన్యం ఏర్పాట్లు చేస్తోంది. దీనికి తోడు సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడానికి భారీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఉత్పత్తి వ్యయం తగ్గించుకోవడంతో పాటు ఉత్పాదకతను పెంచుకోవడంపై దృష్టి సారించింది. భూగర్భ గనుల నుండి బొగ్గు ఉత్పత్తికి టన్నుకు ప్రస్తుతం రూ.8వేలకు చేరినందున దీన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని సంస్థ భావిస్తోంది. అయితే ఎక్కడ ఉత్పత్తికి అవకాశం ఉందో అక్కడ మరింత ఎక్కువ శ్రద్ధ వహించాలని సీఎండీ సూచించారు.

రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి జిల్లా వాసులకు చోటు

ఆసిఫాబాద్: తెలంగాణ భట్రాజు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భట్రాజు సంఘం ప్రధాన కార్యదర్శి కేసిపెద్ది రామరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జిల్లా ఉపాధ్యక్షులు తంగెళ్ల మధుసూదన్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘ భవనంలో నిర్వహించిన రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గంలో వీరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో తమకు చోటు కల్పించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



తాంసిలో నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది. పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే విద్యార్థులు చేరుకున్నారు. మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 10514 విద్యార్థులకు 10463 మంది హాజరయ్యారని, 51 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత తెలిపారు.

జైనథ్ : మండలంలోని గిమ్మ పెండల్‌వాడ, జైనథ్ ఉన్నత పాఠశాలలో సోమవారం మొదలైన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ రాఘవేంద్రరావు తనిఖీ చేశారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

తలమడుగు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ వనజారెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థులకు తాగునీరు, గ్లూకోస్ అందుబాటులో ఉంచాలని తెలిపారు.

కాసిపేట : పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షా కేంద్రానికి గంట ముందు నుంచే విద్యార్థులు చేరుకున్నారు. మొత్తం మూడు కేంద్రాల్లో 389 మంది విద్యార్థులకు 387 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

కౌటాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాల్లో సోమవారం పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఎంఈఓ డి సోమయ్య తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 210 మంది విద్యార్థులకు ఇద్దరు గైర్హాజరై 208 మంది పరీక్ష రాసినట్లు సీఎస్ జైరాజ్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 122 మంది విద్యార్థులకు ఒకరు గైర్హాజరై 121 మంది పరీక్షలు రాసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ జయంతి తెలిపారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

దహెగాం : పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 148 మంది విద్యార్థులకు 146 మంది హాజరయ్యారు. కేజీబీవీలో 114 మంది విద్యార్థులకు 113 మంది హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్‌లు నరేందర్, శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

వాంకిడి : మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగినట్లు ఎంఈఓ మనుకుమార్ తెలిపారు. మండలంలో మొత్తం 299 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొదటిరోజు జిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో 155 మంది విద్యార్థులకు 154 మంది, ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రంలో 144 మంది విద్యార్థులకు 143 మంది విద్యార్థులు హాజరయ్యారు.

బాసర : పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. 269 మంది విద్యార్థులకు 268 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఇన్‌చార్జి ఎంఈఓ మైసాజీ తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు తాగు నీరు అందుబాటులో ఉంచామన్నారు.

తాంసి : పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తాంసి హైస్కూల్, పొన్నారి, సుంకిడి కస్తూరిబా గాంధీ పాఠశాలలకు చెందిన మొత్తం 190 మంది విద్యార్థులు కప్పర్ల హైస్కూల్‌లో పరీక్షలు రాశారు. భీంపూర్ మండలం అందర్‌బంద్‌లో 127 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు పరీక్షా కేంద్రం పరిశీలకులు తెలిపారు.

భీమిని : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు 111 మంది విద్యార్థులకు 105 మంది హాజరైనట్లు సిఎస్ దేవానందం తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ లక్ష్మీరాజయ్య సందర్శించారు.

ఎస్సైగా మహేందర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ - భీమిని



నూతన ఎస్సైగా కె.మహేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ ఎస్ఐగా పని చేసిన వెంకటేష్ బదిలీపై గోదావరిఖని వన్‌టౌన్‌కు వెళ్లారు. మందమర్రి టూ టౌన్ ఎస్సై పని చేస్తున్న మహేందర్ సోమవారం ఇక్కడికొచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసులో భాగంగా స్టేషన్‌కొచ్చే ఫిర్యాదులను, సమస్యలను పరిష్కరించడానికి ముందుంటానని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా ప్రజలు ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. గ్రామాల్లో ఎవరైన అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు చెప్పాలన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకి సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - దహెగాం



మండలంలోని లగ్గామ గ్రామ సమీపంలో పెంచికల్‌పేట్ క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా దహెగాం పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ సనత్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు సంతోష్‌గౌడ్‌తో పాటు నాయకులు కోండ్ర మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మహనీయులు చూపిన బాటలో నడవాలి

- కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలు ప్రజలకు తెలిసేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కొమురయ్య పోరాటాలను నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో నడవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొమురయ్య వీరోచితంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. భూమి, భుక్తి కోసం పోరాటం చేసి అమరులయ్యారని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాల సాధనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, బిసి సంక్షేమ శాఖ అధికారి రాజలింగు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షా, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతిని 1969 తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం పీడిత ప్రజల కోసం పోరాడి ప్రాణాలు విడిచిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కలికోట రమణయ్య, ఎల్లాగౌడ్, వాహబ్, నాగయ్య, దేవయ్య, నారాయణ, మురళీధర్‌రావు పాల్గొన్నారు.

పంచాయతీల వారీగా స్వచ్ఛత ప్రణాళికలు తయారు చేయాలి

నవతెలంగాణ-జైపూర్



మండల పరిధిలో చేపట్టిన మూడు రోజుల స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్-2 శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛత ప్రణాళికలు తయారు చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ సూచించారు. ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మణ్, ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్-2 రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే పూర్తి చేసుకుని గ్రామ పంచాయతీ సామాజిక చిత్ర పటాన్ని గీశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి, మరుగు దొడ్ల నిర్వహణ, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ సరైన పద్ధతుల్లో కొనసాగాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించాలని ఈ సందర్భంగా రెడ్యూస్ ఆఫ్ ప్లాస్టిక్‌లో భాగంగా సర్పంచ్ వెంకటేశ్వర్‌గౌడ్ స్టీల్ బ్యాంక్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఓఏలు, ఎఫ్ఏలు, శిక్షకులు పాల్గొన్నారు.

గ్రామంలో ప్రతి ఒక్క కూలీకి పని కల్పిస్తాం



నవతెలంగాణ-కుభీర్

గ్రామంలో జాబ్ కార్డ్ కల్గిన ప్రతి కుటుంబానికి జాతీయ ఉపాధి హామీ కింద పని కల్పించేందుకు కృషి చేస్తామని టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ అన్నారు. సోమవారం పార్డి-బి, చాత, హల్దా, విరేగాంలో ఉపాధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డ్ కల్గిన ప్రతి కుటుంబానికి పని కల్పిస్తామన్నారు. పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుకారాం, పంచాయతీ కార్యదర్శి కమల్‌సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ షకీల్, సుభాష్ పాల్గొన్నారు.

మహావీరుని ఆశయాలు కొనసాగించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జైనమత మహావీరుని ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని జైన సమాజం అధ్యక్షుడు అజిత్ జైన్ అన్నారు. మహావీరుని 2622 జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలో జైన సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైన దేవాలయం నుండి పొట్టి శ్రీరాములు చౌక్ వివేకానంద చౌక్ అంబేద్కర్ చౌక్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అహింసతో ప్రపంచశాంతి కలుగుతుందని మహావీరుడు తెలిపారని అన్నారు. సాదాసీదా జీవనమే మానవ జీవితానికి అలంకారమని, అహింసను అలవర్చుకుని లోకానికి ఆనందాన్ని కలిగించాలని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జైనసమాజం ఉపాధ్యక్షుడు దిలీప్ తాటియా, కార్యదర్శి వినోద్ తాటియా, కోశాధికారి మూల్‌చంద్ లోధా, సహాయ కోశాధికారి నరేంద్ర లోధా, ఆసిఫాబాద్ జైనసమాజ్ నవ్యువక్ మండల సభ్యులు పాల్గొన్నారు. మహావీరుని జయంతిని పురస్కరించుకొని బస్‌స్టేషన్‌లో అజిత్ కుమార్ జైన్ తరపున చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ఆసిఫాబాద్ ప్రభుత్వాసుపత్రిలో నవీన్ కుమార్ అరోరా తరపున రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కర్జీ భీంపూర్‌లో పోషణ పక్వాడ



నవతెలంగాణ - భీమిని

మండలంలోని కర్జీ భీంపూర్ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. సర్పంచ్ సవిత హాజరై మాట్లాడారు. బాలికలు, మహిళలు, ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. మొలకెత్తిన వాటిని తినడం వల్ల ఎక్కువ పోషకాలు లభిస్తాయని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శిరీష, ఆశా కార్యకర్త రాజేశ్వరి, మహిళలు, గర్భిణులు పాల్గొన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉట్నూర్ మండల కేంద్రంలోని సెంట్ పాల్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ రాహుల్ రాజ్‌ను ప్రజావాణిలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల హనుమాన్ మాల వేసుకొని వచ్చిన విద్యార్థిని పాఠశాలకు అనుమతించలేదని తెలిపారు. పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సీనియర్ నాయకులు అవునూరి శ్రీనివాస్ ఉన్నారు.

వ్యవసాయ కళాశాల ఏర్పాటు పట్ల హర్షం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం పట్ల టిఆర్ఎస్ యువత హర్షం వ్యక్తం చేస్తూ ఎన్టీఆర్ చౌక్‌లో సోమవారం సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జిల్లా విద్యార్థులు వ్యవసాయ విద్యను చదవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఈ విద్యా సంవత్సరం నుండి బీఎస్సీ అగ్రికల్చర్ తరగతులు ప్రారంభం కానుండడం పట్ల బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి నాయకులు శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం 60 సీట్లతో కళాశాలను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు శివకుమార్, వాఘ్మారే ప్రశాంత్, సాయి, ఇబ్రహీం, రాజేష్, హరీష్, దాస్, సతీష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 700 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Karimnagar-I Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

DUBBASI RAGHUVARAN & Others
1. Dubbasi Raghuvaran S/o. Laxman Age: 28years, Occ: Sales Executive, Hyderabad, R/o. H.no. 2-110/A, Garrapally, Sulthanabad, Peddapally.
4. Kondra Kanakaiah S/o. Posham, Age: 54years, Occ: DR-BPA-SRP, General Mazdoor, R/o. H.no. 6-350/18A, Krishna Colony, Mancherial.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-04-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 610 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Mankammathota Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant

VERSUS

SALVAJI JEEVAN RAO & Others
4. MD.SALEEM, S/o. Mahaboob Ali, Age: 48Yrs, Occ: M/s. Raju Tea Stall, R/o. H.No: 7-2-730, Mankammthota, Karimnagar.
5. MD GOUSE, S/o. Mahaboob, Age: 56Yrs, Occ: Support Man, SRP Area, R/o. H.No. 11-102, Gandhinagar, C.C.C Naspur, Mancherial, Adilabad.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-04-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 201 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd.,Garimilla Branch.
.... Disputant

And

Neelam Komaraiah & Others
.... Opponents

To,
OP-2 Banna Rajam, S/O. Yellaiah, Age: 57yrs, Occ: Conveyor Operator In Chp-Gdk- 3 R/O. H.No: 22/48,Gandhi Nagar, Ccc Naspur, Mdl: Naspur, Dist: Mancherial.
OP-3 Endapalli Rajesh, S/O. Bapu, Age: 48yrs, Occ: General Mazdoor In Chp-Gdk-Oc3, R/O. Q.No: Nt.6 , Jawahar Nagar, Area Hospital Back, Godhavarikhani, Dist: Pedapelli.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 202 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Garimilla Branch.
.... Disputant

And

Aluka Vinod Kumar & Others
.... Opponents

To,
OP-1 Aluka Vinod Kumar, S/O. Mallaiah, Age: 33yrs, Occ: Private Advocate In Mancherial, R/O.H.No. 56-93,Subhash Nagar, Rk-I Area Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP-4 Alka Mallaiah S/O.Narsaiah, Age: 61yrs, Occ: Trammer In Rkp-1a Incline, R/O. H.No: 56-93, Subhash Nagar, Rk-I Area Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 203 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Garimilla Branch.
.... Disputant

And

Mothukuri Srinivas, & Others
.... Opponents

To,
OP-1 Mothukuri Srinivas, S/o. Anjaiah, Age: 49yrs, Occ: Jr Asst, O/O Mpdo, Mpp, Nennel, R/o. H.No: 12-196, Gouthami Nagar, Post & Dist: Mancherial.
Op-3 Bijigiri Shyam Kumar, S/o. Ramchander, Age: 33yrs,Occ: Panchayathh Secretery, Gp Konampet, O/o Mpdo, Mpp, Nennel, R/o. Asshoknagar, Post: Bellampally, Dist: Mancherial.
Op-4 Garige Ramesh, S/o. Gangaiah, Age: 48yrs, Occ: Attender, O/o Mpdo, Mpp, Nennel, R/o. H.No: 1-31, Besthawada, Po & Mdl: Nennel, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 204 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Garimilla Branch.
.... Disputant

And

Mateti Renuka & Others
.... Opponents

To,
OP-3 Bollineni Laxmi Narayana, S/O. Venkaiah, Age: 55yrs, Occ: Telecom Technician, O/O Bsnl, Mancherial, Dist Mancherial, R/O.H.No: 27-18/1, Hmaliwada, Post: Mancherial, Dist: Mancherial, Mancherial.
Op-4 Geela Srinivas, S/O. Yellaiah, Age: 42yrs, Occ: Tech (TRS0-1, S.C Railway, Kazipet, Dist: Wrangal, R/O.H.No: 26-134, Hmaliwada, Post: Mancherial, Dist: Mancherial

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 205 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Garimilla Branch.
.... Disputant

And

Mohd Majeed Hussain, & Others
.... Opponents

To,
OP-1 Mohammad Majeed Hussain, S/O. Sadeek Hussain, Age: 48yrs, Occ: Coal Transport Representative At Srirampur, R/O. H.No: 12-75, Rallapet, Post & Dist: Mancherial.
Op-4 Mohammed Saleem, S/O. Ibrahim Sahab, Age: 39yrs,Occ: Survey Mazdoor, Rk-7 Incline, Srirampur, R/O. H.No: New House, Opp: Madina Masjid, Krishna Colonny, Post: Srirampur, Mdl: Naspur, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 208 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Garimilla Branch.
.... Disputant

And

Reguchettu Shirish Kumar & Others
.... Opponents

To,
OP-1 Reguchettu Shirish Kumar, S/O. Lingaiah, Age: 34yrs, Occ: Jr. Plant Assistant, T.S.P.G.0 Ltd, Chelpur, Dist: Jayashankar, R/O. H.No: 3-59/1, Hanuman Nagar, Post: Bhoopalpally, Dist: Jayashankar.
Op-2 Regichettu Mukesh Kumar, S/O. Lingaiah, Age: 29yrs, Occ: M.V. Driver, G.D.K, Oc-2, Rg-3 Area, R/O. Q.No: S72-750, Centinory Colony, Mdl: Ramagiri, Dist: Peddapally.
Op-3 Manabothula Raju, S/O. Chandraiah, Age: 32yrs, Occ: Drill Optr Trainee, Pr Oc, Manuguru, R/O: H.No: 20-110, Rk-5 Colony, Post: C.C.C, Mdl: Naspur, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 209 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Branch Garimilla.
.... Disputant

And

Vitthanala Laxmi Kumari & Others
.... Opponents

To,
OP-1 Vitthanala Laxmi Kumari, W/O. Srinivas Rao, Age: 48 Yrs, Occ: Mpps-Cook-Cum Helper, Gandhi Nagar, R/O. H.No: 12-96, Gandhi Nagar, Post: Ccc, Mdl: Naspur, Dist : Mancherial.
Op-2 Vitthanala Srinivas Rao, S/O. Madaraiah, Age: 56yrs, Occ: Genaral Mazdoor, Srirampur Area, R/O. H.No: 12-96, Gandhi Nagar, Post: Ccc, Mdl: Naspur, Dist : Mancherial.
Op-3 Dommety Jogeshwar Rao, S/O. Narasimha Murthy, Age: 52yrs, Occ: Pump Operator, Ik- 1 a Incline, Srirampur Area, R/O: Q.No: Sd-788, A-Zone, Shivaji Nagar, Post: Ramakrishnapur, Mdl: Mandamarri, Dist : Mancherial.
Op-4 Vitthanala Venkateshwarlu, S/O. Maridaiah, Age: 53yrs, Occ: General Mazdoor, Rk-7 Incline, Srirampur Area, R/O. H.No: 12-91, Gandhi Nagar, Post: Ccc, Mdl: Naspur, Dist : Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 210 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Branch Luxettipet.
.... Disputant

And

Rapaka Srinivas Yadav & Others
.... Opponents

To,
OP-2 Gadapa Srnivas, S/O. Lingaiah, Age: 43yrs, Occ: Supportman, Kk-5 Incline, Mandamarri Area, R/O.Q.No: D-12-H, Pranahitha Colony, Post & Mdl: Mandamarri, Dist: Mancherial.
Op-4 Katukam Jaya Shankar, S/O. Bhoomaiah, Age: 48yrs, Occ: Artisan Grade-I, Tstransco, Karimnagar, R/O.H.No: 9-114, Kothapalle(Haveli), Po & Dist: Karimnagar.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Luxettipet.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 211 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Branch Luxettipet.
.... Disputant

And

Neelam Komaraiah & Others
.... Opponents

To,
OP-1 Neelam Komaraiah S/O Bheemaiah, Age: 56yrs, Occ: Singareni Employee, Conveyor Oprtr, Ramagundam, R/O. Q.No: 1388, Shirkey Colony, Ccc, Mdl: Naspur, Dist: Mancherial.
Op-2 Vithanala Srinivasa Rao S/O Maradaiah, Age: 56yrs, Occ: Singareni Employee, General Mazdoor, Srirampur, R/O. H.No: 12-96, Gandhi Nagar, Ccc, Mdl: Naspur, Dist: Mancherial.
Op-3 Dommety Jogeshwar Rao S/O Narasimha Murthy, Age: 52yrs, Occ: Singareni Employee, Pump Oprtr, Srirampuur, R/O. Q.No: Sd-788, A-Zone, Shivaji Nagar, Post: Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Luxettipet.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 213 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Luxettipet Branch.
.... Disputant

And

Motapalukula Hemalatha & Others
.... Opponents

To,
OP-1 Motapalukula Hemalatha, W/O. Thirupathi, Age: 41yrs, Occ: House Wife, R/O. H.No: 8-74, Kotha Kommugudem, Post & Mdl: Dandepally, Dist: Mancherial.
Op-2 Angala Mallesh, S/O. Rajamallu, Age: 53yrs, Occ: Sccl, Rk-8 Mine,Srirampur Area, R/O. H.No: 7-59, Ccc, Town Ship, Sri Laxminagar, Mdl & Dist: Mancherial.
Op-4 Motapalukula Thirupathi, W/O. Shankar, Age: 41yrs, Occ: Bussiness, R/O.H.No: 8-74, Kotha Kommugudem, Post & Mdl: Dandepally, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Luxettipet.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 214 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Garimilla Branch.
.... Disputant

And

Thota Shankaraiah & Others
.... Opponents

To,
OP-1 Thota Shankaraiah, S/O. Komuraiah, Age: 57yrs, Occ: General Mazdoor, Rk-7 Incline Srirampur Area, R/O. Q.No: D-1604, Shirkey Colony, Post: Ccc, Mdl: Naspur, Dist: Mancherial.
Op-2 Neelam Komuraiah, S/0. Bheemaiah, Age: 56yrs, Occ: Conveyor Oprtr Chp-Gdk Oc-3, Ramagundam, R/O. Q.No: 1017, Shirkey Colony, Post: Ccc, Mdl: Naspur, Dist: Manceria.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 217 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Garimilla Branch.
.... Disputant

And

Neelam Komaraiah & Others
.... Opponents

To,
OP-1 Neelam Komaraiah, S/0. Bheemaiah, Age: 57yrs, Occ: Conveyor Operator, Chp-Gdk Oc-3, Ramagundam-Ii Area, R/O. H.No: 7-17/6/A/1 Fci Colony, Post & Mdl: Naspur, Dist: Mancherial.
Op-2 Ungu Venkatesham, S/0. Lingaiah, Age: 48yrs, Occ: General Mazdoor, Chp-Gdk Oc-3, R/O. Q.No: T2-400, Thilaknagar, Post: Godhavarikhani, Dist: Peddapally. Op-3 Banna Rajam, S/0. Yellaiah, Age: 56yrs, Occ: Conveyor Operator, Chp-Gdk, Oc-3 Ramagundam, H.No: 120/2, Gandhi Nagar, Post: Ccc, Mdl: Naspur, Dist: Mancherial. Op-5 Geesala Satyanarayana, S/0. Simhachalam, Age: 57yrs, Occ: Sr.Asst, Splgr(Slp), Srirampur Area, R/O. Q.No: Sd- 229, Bhagathsingh Nagar, Post: Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 218 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Branch Garimilla.
.... Disputant

And

Juvvi Chandramouli & Others
.... Opponents

To,
OP-1 Juvvi Chandramouli, S/O. Bheemaraju, Age: 47yrs, Occ: Vro At Thimmapur, 0/0. Tahsildar, Luxettipet, Mancherial, R/O. H.No: 12-72/1, Gouthami Nagar, Post: Mancherial, Dist: Mancherial.
Op-3 Kola Narsimulu, S/O. Venkaty, Age: 48yrs, Occ: Vro At Naspur, 0/0. Tahsildar, Naspur, Mancherial, R/O. H.No: 2-68, Vill: Ponnaram, Mdl: Mandamarri, Dist: Mancherial.
Op-4 Malem Ratnaiah, S/O. Ankulu, Age: 49yrs, Occ: Vro At Kududa, 0/0. Tahsildar, Bejjur, Komurambheem (Asifabad), R/O. H.No: 4-36, CIO. Babar Hussaian, Besthawada, Post: Bejjur, Mdl: Bejjur, Dist: Komurambheem (Asifabad).

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-04-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Garimilla.

పౌష్టికాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-జైపూర్



సంపూర్ణ ఆరోగ్యం కోసం రోజు వారి ఆహారంలో పౌష్టికాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మన్ అన్నారు. పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం కానుకూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వెంకటేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ద్వారా గ్రామస్తులకు ఆకు కూరలు, చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ మేడి సునిత తిరుపతితో కలిసి మాట్లాడుతూ గర్భిణులు, పిల్లలు చిరుధాన్యాలతో తయారు చేసుకున్న ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. పిల్లల శారీరక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని, పలు రకాలైన పోషక విలువలు అందుతాయని తెలిపారు.

గీతాపారాయణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కౌటాల



మండలకేంద్రంలోని బోనగిరి సుధాకర్ దంపతులు తన గృహంలో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న గీతాపారాయణం కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవడానికి గీతాపారాయణం ఎంతో అవసరమని అన్నారు. ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా, సన్మార్గంలో నడువడానికి ఆధ్యాత్మిక కార్యక్రమం అవసరమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్షణకు ప్రాధాన్యత ఇచ్చి పనులు చేయాలి



నవతెలంగాణ - రెబ్బెన

సోమవారం బెల్లంపల్లి ఏరియా వర్క్‌షాపులో ఏరియా స్టోర్, వర్క్‌షాప్ ఉద్యోగులకు కార్పొరేట్ డీజీఎం(సేఫ్టీ) జీఎస్ గోపాల్‌రాజు, ఎస్ఎంటీ (సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్) అమలుపై అవగాహన కల్పించారు. సేఫ్టీ మేనేజర్‌మెంట్ ప్లాన్ రూపకల్పన, దాని అమలు ప్రాధాన్యత అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన గతంలో జరిగిన ప్రమాదాలు ఎలా జరిగాయో, వాటిని ఎలా అధిగమించాలో తెలియజేశారు. కార్మికులు, ఉద్యోగులు పనిలో నిర్లక్ష్యం చేయకుండా ఉండాలన్నారు. వేగం, నిర్లక్ష్యమే ప్రమాదాలకు మూలకారణమన్నారు. సమిష్టిగా పనిచేసే సమయంలో ఒకరి నిర్లక్ష్యం 10 మందికి ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందన్నారు. కార్యక్రమంలో ఏజీఎం ఎం తిరుమలరావు, డీజీఎం వర్క్‌షాప్ కృష్ణమూర్తి, డీజీఎం స్టోర్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఆదివాసుల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

అమాయక ఆదివాసుల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పట్టణంలో కొంతకాలంగా సర్వే నెంబర్ 72లో భూ తగాదా వ్యవహారం కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. దీని ఆసరా చేసుకొని అమాయక ఆదివాసులను కొంతమంది ఆదివాసీ నాయకులు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివాసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దని తెలిపారు.

కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ విడుదలైందన్నారు. మార్చ్ 27 నుండి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఏప్రిల్ 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - రెబ్బెన

సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్(రిజిష్టర్ నెంబర్ 1630/82) బెల్లంపల్లి ఏరియా గోలేటి కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా మారపెల్లి అంబేద్కర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్‌గా సత్యం రాజాబాబును ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అసోసియేషన్ అధ్యక్షుడు యాట ఓదెలు, వర్కింగ్ ప్రెసిడెంట్ కందారపు లింగమూర్తి, వైస్ ప్రెసిడెంట్ ఆడెపెల్లి రాంచందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ తామెర ప్రవీన్, మందమర్రి ఏరియా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సుంకర రమేష్ హాజరయ్యారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్లు, బెల్లంపల్లి ఏరియా గోలేటి బ్రాంచ్ కార్యకర్తలు కర్రావుల దేవేందర్, నాతారి రమేష్, దాగం సంజీవ్, కాంపెల్లి రమేష్, ధన్‌కుమార్, మాటూరి లక్ష్మీనారాయణ, జాడి మనోహర్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పథకాలన్నింటినీ ఆత్మీయ సమ్మేళనాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని వాటిని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. జిల్లా కేంద్రంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాల ద్వారా ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. దీనిని విజయవంతం చేయడానికి నాయకులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేణి మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను విస్మరించకూడదు

నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్



ఎస్సీ వర్గీకరణను విస్మరించకూడదని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ అన్నారు. సోమవారం బిజెపి కార్యాలయంలో రాష్ట్ర నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ పోరాడుతోందని, ప్రతి సందర్భంలో తమకు బిజెపి మద్దతుగా నిలిచిందని తెలిపారు. రాష్ట్ర జాతీయ బిజెపి నాయకత్వాన్ని వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేలా ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో మాదిగల ఆవేదనకు గురవక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ కుడాల స్వామి, కాంబ్లే బాలాజీ, బరుకుంట సుభాష్, చిట్టి రవి, మోరే శ్రీకాంత్, అశోక్, పాసుల శ్రీకాంత్, గజ్జెల అశోక్, బాబు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ, టీబీజీకేఎస్‌తో కార్మికులకు ప్రయోజనం శూన్యం

నవతెలంగాణ-జైపూర్



1998 నుండి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘాలుగా ఎన్నికైన ఏఐటీయూసీ, టీబీజీకేఎస్‌లతో సింగరేణి కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయిందని బీఎంఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు పేరం రమేశ్ విమర్శించారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) ఇందారం ఓసీ పిట్ కార్యదర్శి బొడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. 1998 నుండి మూడు పర్యాయాలు ఏఐటీయూసీ, రెండు పర్యాయాలు టీబీజీకేఎస్ కార్మిక సంఘాలుగా గెలుపొంది కార్మికుల హక్కులను యాజమాన్యానికి తాకట్టు పెట్టాయని అన్నారు. సింగరేణికి ఇవ్వాల్సిన రూ.28వేల కోట్లు ఇవ్వకపోగా తెలంగాణ సెంటిమెంట్‌ను వాడుకున్న ప్రభుత్వ తీరును విమర్శించారు. సింగరేణిలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. మితిమీరిన రాజకీయ జోక్యం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీని గెలిపిస్తే స్వార్థ రాజకీయాల కోసం కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. టీబీజీకేఎస్ సింగరేణిని అమ్ముకుంటుందని కార్మికులు ఇది గమనించాలని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో ఏఐటీయూసీ, టీబీజీకేఎస్‌ను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, లక్ష్మణ్, వినోద్, రమేశ్, క్రాంతి పాల్గొన్నారు.

ఎస్పీఎం కాంట్రాక్టు కార్మికులకు రూ. 35 వేలు చెల్లించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లు కాంట్రాక్టు కార్మికులకు గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హామీ ఇచ్చిన మేరకు రూ. 35 వేలు చెల్లించాలని బీజేపీ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ హేమంత్ బోర్కడేను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంట్రాక్టు కార్మికులతో సమావేశమై ఎన్నికలు కాగానే యాజమాన్యంతో మాట్లాడి ఒక్కో కార్మికునికి రూ. 35 వేలు చెల్లిస్తానని హామీ ఇచ్చాడని, ఐదేళ్లు గడిచినా ఇప్పటి వరకు చెల్లించలేదని అన్నారు. అంతేకాకుండా గతంలో పని చేసిన కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కొత్తగా చేర్చుకుంటున్న కాంట్రాక్టు కార్మికులు స్థానికులై ఉండాలని, పాత గ్రాట్యుటీ, పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మిల్లులో క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు కొంగ సత్యనారాయణ, గోలెం వెంకటేష్, సి వెంకటేష్, అంబాల ఓదేలు, ఎల్ములె శంకర్, డొంగ్రి భీంరావు ఉన్నారు.

సిర్పూర్(టి)లో శివాజీ వర్ధంతి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



ఛత్రపతి శివాజీని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను సాధించే వరకు పాటుపడాలని ఆరె సంఘం మండలాధ్యక్షుడు చంకపురి శంకర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని న్యూకాలనీలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ స్వరాజ్య నిర్మాణం కోసం పాటుపడ్డాడని అన్నారు. ఆనాటి రోజుల్లో అనగారిన కులాలపై మొగల్ చక్రవర్తుల ఆధిపత్యాన్ని ఛేదించడానికి అనేక ఉద్యమాలు చేసి స్వరాజ్యం కోసం పోరాటాలు చేశారని అన్నారు. స్వరాజ్యం కోసం పాటుపడిన ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆశయాలు సాధించే దిశగా యువత ఉండాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు బొయిరె రమేష్, చౌదరి భగవాన్, కిషన్, సుధాకర్, లక్ష్మయ్య, దిలీప్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ-కౌటాల

అధికారుల సహకారంతో తాండూరు మండల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వ్యవసాయ అధికారి కిరణ్మయి మాట్లాడుతూ మండలంలోని అర్హత కలిగిన రైతులకు రైతుబంధు రైతు బీమా పథకాల ద్వారా 17 కోట్ల 73 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తహసీల్దార్ కవిత తెలిపారు. పంచాయితీ ఇంజనీరింగ్ అధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ మండలంలో సీఎస్ఆర్ నిధులతో మంజూరైన కొత్తపెల్లి చౌటపల్లి ద్వారకాపూర్ బీటీ రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఎమ్మార్ ఆర్ గ్రాండ్ ద్వారా మంజూరైన బిటీ రోడ్లను సత్వరమే పూర్తి చేయనున్నట్లు చెప్పారు. వరదలుంపు కింద చౌటపల్లి గ్రామపంచాయతీకి రూ.84 లక్షలతో బీటీ రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. వేసవి దృశ్య మండలంలో బోయపల్లి మినహా అన్ని గ్రామాలకు మంచినీరు అందిస్తున్నట్లు మిషన్ భగీరథ డీఈ సయ్యద్ హజార్ తెలిపారు. మాదారం ఎంపీటీసీ సూరం రవీందర్ మాట్లాడుతూ మాదారం 3 పంచాయతీలు అక్రమ కట్టడాలకు ఇంటి నెంబర్ ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు కుక్కల బెడదతో సతమతమవుతున్నట్టు అచలాపూర్ సర్పంచ్ దాగం శంకరమ్మ తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ ప్రణాళిక బద్ధమైన బోధనతో విద్యార్థులు మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తున్నట్లు ఎస్ఓ కవిత తెలిపారు. మండలంలో హెల్త్ క్యాంపుల ద్వారా ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నట్లు డాక్టర్ కుమారస్వామి తెలిపారు. రూ.49 లక్షల వ్యయంతో నరసాపూర్ పంచాయతీకి త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు ఏఈ ప్రభాకర్ తెలిపారు. గిరి వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బానయ్య, సింగల్ విండో చైర్మన్ దత్తు మూర్తి, బెల్లంపల్లి ఏడీఏ సురేఖ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లాలో మొదటి రోజు ప్రశాంతంగా పది పరీక్షలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో పదోతరగతి పరీక్షలు మొదటి రోజు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. జిల్లావ్యాప్తంగా మొత్తం 39 సెంటర్లను ఏర్పాటు చేశారు. వీటిలో 6823 మంది విద్యార్థులను కేటాయించగా, 6759 మంది విద్యార్థులు హాజరయ్యారని, 64 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 99.06 శాతం గా విద్యార్థుల హాజరు శాతం ఉందని జిల్లా విద్యాధికారి అశోక్ తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యం కేసులు, మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని పేర్కొన్నారు. జిల్లాలోని పలు కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు.

పెంచికల్‌పేట్ : మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో పదో తరగతి పరీక్షలకు మొదటి రోజు 172 మంది విద్యార్థులకు గాను 162 మంది విద్యార్థులు హాజరైనట్టు, 10 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్ తెలిపారు. పరీక్ష హాలులో విద్యార్థులకు చల్లని మినరల్ వాటర్‌ను జాగృతి అధ్యక్షుడు నగునూరి శ్రీనివాస్ ప్రతిరోజు విద్యార్థులకు అందజేయనున్నట్టు తెలిపారు. పరీక్ష కేంద్రం ఆవరణలో పరీక్ష అనంతరం పదో తరగతి విద్యార్థులకు ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు జూస్ అందజేశారు. కార్యక్రమంలో పోతపెల్లి సర్పంచ్ దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు.

జన్నారం : పదవ తరగతి పరీక్షలలో మొదటి రోజు ముగ్గురు విద్యార్థులు గైరాజర్ అయినట్లు ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో బాలికల, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఒకరు చొప్పున ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు కాగా మొత్తం 647 మందికి గాను 644మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్టు తెలిపారు. మండల కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ తిరుపతిరెడ్డి పర్యవేక్షించారని పేర్కొన్నారు.



జన్నారంలో..

బహిరంగ సభ విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



నవతెలంగాణ-దండేపల్లి

మంచిర్యాలలో ఈ నెల 8న నిర్వహించే కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ముత్యంపేట గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో తలపెట్టిన బహిరంగ సభకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క హాజరవుతారని అన్నారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా సాగుతున్న ఈ పాదయాత్రను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున కార్యకర్తలు గ్రామాల్లో సైనికుల్లా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ బహిరంగ సభకు ఎంతో ప్రత్యేకత ఉందని బహిరంగ సభ విజయవంతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డ్‌ల నియామకాలు చేపట్టాలి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో గత పది సంవత్సరాల నుంచి సెక్యూరిటీ గార్డుల నియామకం చేపట్టడం లేదని, దీంతో దొంగతనాలు ఎక్కువ అయ్యాయని వెంటనే పర్మనెంట్ సెక్యూరిటీ గార్డ్‌ల నియామకాలు చేపట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లోని సెక్యూరిటీ డిపార్ట్మెంట్ ఆవరణలో ఏరియా ఉపాధ్యక్షుడు గుల్ల బాలాజీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా సీనియర్ సెక్యూరిటీ గార్డ్‌లకు ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా సెక్యూరిటీ గార్డులను కేవలం గేటు వరకే పరిమితం చేస్తూ వారిని కంపెనీ ఆస్తుల రక్షణకు వినియోగించుకోవడంలేదని, సెక్యూరిటీ సిబ్బంది పోస్టుల వద్ద తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, మోడ్రన్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు వెంగళ శ్రీనివాస్, శ్రీధర్, లక్ష్మారెడ్డి, సంఘం రాజయ్య పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల సమ్మె నోటీసు



నవతెలంగాణ-దండేపల్లి

ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏపీఎం బ్రహ్మయ్యకు వీఓఏలు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వీఓఏల సంఘం అధ్యక్షురాలు అనంతలక్ష్మి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తాము ప్రతి మహిళ ఇంటికి తిరుగుతూ వారి ఆర్థిక అభివృద్ధికి, సామాజిక ఎదుగుదలకు తాము ఎంతగానో కృషి చేశామని వారిని చైతన్య పరుస్తూ సమాజంలో నిలదొక్కుకోవడానికి ఎంతగానో కష్టపడ్డామని అన్నారు. కనీస వేతనం రూ.26,000 చెల్లిస్తూ పీఆర్సీ అమలు చేయాలని, తమకు ఇచ్చే జీతం నేరుగా తమ ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. తమకు ఐడి కార్డులు జారీ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హత కలిగిన వారిని సీసీలుగా పదోన్నతి కల్పించాలని, 58 జీఓ సవరించి అనెక్సర్ 5ను రద్దు చేయాలన్నారు. మహిళా సంఘాలకు రావలసిన రూ.350కోట్ల వడ్డీ లేని రుణాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు సమ్మె విరమించమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బద్రి సత్తన్న, ఉపాధ్యక్షుడు ముత్యం శ్రీనివాస్, కోశాధికారి బొలిశెట్టి విజయ పాల్గొన్నారు.

నేషనల్ హైవే రూట్ మార్చాలని వినతి



నవతెలంగాణ-లక్షెట్టిపేట్

63వ నేషనల్ హైవేలో నూతనంగా నిర్మిస్తున్న ఫోర్ వే లైన్ కోసం రూట్ మార్చాలని సోమవారం ఐబీలో ఎమ్మెల్యే దివాకర్‌రావుకు దండేపల్లి, లక్షెట్టిపేట్ మండలాల్లో భూములు కోల్పోతున్న నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాము ఎన్నో ఏళ్లుగా ఈ భూములనే నమ్ముకుని వ్యవసాయం, వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నామని ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దండేపల్లి మండలంలోని కన్నెపల్లి లక్షెట్టిపేట్ మండలంలోని ఉత్కూర్‌లోని పలు సర్వే నంబర్స్ లో భూములు జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని, పాత సర్వే ప్రకారం స్థానిక కరీంనగర్ చౌరస్తా మీదుగా ఫోర్ లైన్ నిర్మాణం చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అధిక శాతం ప్రజలకు నష్టం కలుగుతున్న ఈ రహదారి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరారు. కాగా, భారత జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు ఎమ్మెల్యే హామీనిచ్చారు. అంతకుముందు బాధితులు అంబేద్కర్ చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాజ లింగయ్య పాల్గొన్నారు.

రాంనగర్‌లో పరిష్కారమైన నీటి సమస్య



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీలోని రాంనగర్ కాలనీలో ఏర్పడిన మంచినీటి సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఆ పైపులైన్లలో చెత్తాచెదారం కూడుకుపోవడంతో ఈ కాలనీవాసులకు నెలలుగా నీరు రాక ఇబ్బందులు ఎదుర్కొంన్నారు. రోజురోజుకు మండుతున్నా ఎండలతో బావులలో నీరు అడుగంటి పోయాయి. ఇక నల్లాలను నమ్ముకొని కాలం గడుపుతున్న కాలనీవాసులో నీళ్ల రాకపోవడంతో గత నెల 28న ఆ కాలనీవాసులు కాళీ బిందెలతో రోడ్డుపై రాస్తారోకో చేసిన విషయం తెలిసినదే.. ఆ సమయంలో ఎంపీపీ మాదాడి సరోజనతో పాటు సంబంధిత అధికారులు స్పందించి రాస్తారోకో విరమింప చేయాలని, నాలుగు రోజుల్లో నీటి సమస్య లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఆదివారం రాత్రి నీటిని సరఫరా చేశారు. దీంతో ఎంపీపీ సరోజన, స్థానిక సర్పంచ్ జక్కు భూమేష్ ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రావ్య తోపాటు సంబంధిత అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-లక్షెట్టిపేట్

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది కారుకూరి సురేందర్‌ను మిత్ర బందం సోమవారం ఐబీలో పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ తమ మిత్రుడు ఇప్పటికీ రెండు సార్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో సురేందర్ బాల్య మిత్రులు కర్రే మొగిలి, సత్యం, మల్లేష్, సునీల్, కమలాకర్, కిషన్, రాయుడు, కుమార్ పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్

మంగళవారం 04 ఏప్రిల్ 2023

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ ప్రభుత్వాస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సోమవారం ఎమ్మెల్యే రేఖా నాయక్ ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు ఆస్పత్రుల్లో నెలకొన్న చిన్నపాటి సమస్యలను, కావాల్సిన ఆధునిక పరికరాల కోసం ఆరోగ్యం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడంతో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల్లో డయాలసిస్ బాధితులు ఎక్కువగా ఉన్నందున వారికి దూర భారం తగ్గుతుందని వివరించారు. అలాగే ఖానాపూర్ సీహెచ్‌సీ 50 పడుకల నుండి 100 పడుకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

వారసంతకు వేలం పాట

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామ వారసంతకు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. 2023 సంవత్సరానికి సంబంధించిన ఈ వేలం పాట సర్పంచ్ రాథోడ్ మధుకర్ అధ్వర్యంలో నిర్వహించగా గ్రామానికి చెందిన జాదవ్ లాలూ రూ.57వేల 500 వేలం పాట పలికి వరసంతను సొంతం చేసుకున్నాడు. దీనితో గ్రామ పంచాయతీకి రూ.57వేల500 ఆదాయం చేకూరిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీఓ స్వప్నశీలా, ఉపసర్పంచ్ విష్ణు, కార్యదర్శి కొల రాజశేఖర్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని స్వర్ణ శ్రీరాజరాజేశ్వర గార్డెన్‌లో మంగళవారం జరగనున్న బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభ ఏర్పాట్లను సోమవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. మంత్రి వెంట మండల ఇన్‌చార్జీ అల్లోల మురళీధర్‌రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు వెంకట్‌రామ్ రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, అడెల్లి ఆలయ చైర్మెన్ అయిటి చందు, ఎఎంసీ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాధవ్‌రావు, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ వరం



నవతెలంగాణ-కుభీర్

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరమని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అందుకే అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తోందని అన్నారు. మండలంలోని కుప్టి, దార్‌కుబీర్, డోడర్నా, నిగ్వా, పార్డి(కె), సెరిపెల్లి, గొడిసెర గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు రూ.8లక్షల 20వేల 3వందల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనిల్, పీఏసీఎస్ చైర్మెన్ గంగా చరణ్, వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ శంకర్ చవాన్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల పీరాజి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డిగంబర్ పటేల్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు విజయ్, రమేష్ జాదవ్, శంకర్ ఎంపీటీసీ మల్లారెడ్డి, శ్యామ్‌రావు, దేవిదాస్, మండల నాయకులు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్ ముగింపు కార్యక్రమం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ పక్షోత్సవం ముగింపు కార్యక్రమాన్ని అంకోలి సెక్టార్‌లోని అంకోలి గ్రామంలో సోమవారం నిర్వహించారు. స్వస్థ బాలక్ స్పర్ధ పోటీలో ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చిన వారికి సర్టిఫికెట్ల ప్రదానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా సీడీపీఓ వనజ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నీరజ, సఖి సిబ్బంది లావణ్య, మహిత స్వచ్ఛంద సంస్థ, కోఆర్డినేటర్ ఆదర్శ్, భాగ్యశ్రీ, రాజు, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-దిలావర్‌పూర్

ప్రభుత్వం ప్రతీ సంవత్సరం చేపట్టే ఉపాధి హామీ చట్టాన్ని మండల కేంద్రంలో సోమవారం సర్పంచ్ వీరేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు కూలీలు ఎండలో పని చేస్తారని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. వంద రోజుల పని దినాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, వీడీసీ సభ్యులు గంగారెడ్డి, వార్డు సభ్యురాలు రోజా, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఉగ్గె సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉగ్గె సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం చాంద(టి) గ్రామంలో వివేకానంద చౌరస్తాలో చలివేంద్రాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ ప్రారంభించారు. చాంద(టి) మాజీ ఉప సర్పంచ్ స్వర్గీయ ఉగ్గే సంతోష్ జ్ఞాపకార్థం ఆయన తమ్ముడు ఉగ్గే దత్తు స్థాపించిన ఉగ్గే సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ ఉగ్గే సంతోష్ చాంద గ్రామ ఉపసర్పంచ్‌గానే కాకుండా సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండేవారని వారి మరణానంతరం వారి తమ్ముడు దత్తు తన కుటుంబ సభ్యుల, గ్రామ ప్రజల స్నేహితుల, సహకారాలతో ఈ సేవాకార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉగ్గే సంతోష్ ఫౌండేషన్ అధ్యక్షులు ఉగ్గే దత్తు, బీజేపీ జిల్లా నాయకులు కౌన్సిలర్ రఘుపతి, గ్రామ మాజీ సర్పంచ్ బొజ్జ అడెల్లు, మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ గ్రామ బీజేపీ నాయకులు బావునే నాందేవ్, దాసరి రవి, శ్రీనివాస్, ఆశన్న, మహేష్, ఫరీద్, సత్యం, అబ్బాస్, పోశెట్టి ఇతర నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని హార్కాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు బహుమతులను సర్పంచ్ కుడే కైలాస్ ప్రదానం చేశారు. ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల సందర్భంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న పిల్లలకు ఐసీడీఎస్ సీడీపీఓ వినూత్నల ఆధ్వర్యంలో ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు పాలు, పండ్లు, గుడ్లుతో కూడిన మంచి పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనిత పాల్గొన్నారు.

మహిళ సంక్షేమానికి పెద్ద పీట

● మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కనకపూర్ గ్రామంలోని కేఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మణచాంద, మామడ మండలాల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకలు చేరని ఇల్లు రాష్ట్రంలో లేదని అన్నారు. మహిళ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహిళలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేజీ టూ పీజీ ఉచిత విద్య, కేసీఆర్ కిట్, లాంటి ఎన్నో పథకలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆడ పిల్లల పెండ్లిలకు ఒక మేన మామగా కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం అమలు చేస్తోందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారన్ని తిప్పికొట్టాలని అన్నారు. ఆడపిల్లలకు అండగా నిలబడేది బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. పాదయాత్రలతో ఒరిగేది ఏమి లేదని దమ్ముంటే అభివృద్ధికి సహకరించాలని డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రల్లో ఎలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, రాంకిషన్ రెడ్డి, మండల ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ కవితారెడ్డి, మాజీ ఎంపీపీ కేశం రమేష్, నరేష్‌రెడ్డి, గుజ్జరి గణేష్, జహీర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కారించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుని సమస్యకు పరిష్కారం చూపే విధంగా సమాధానం అధికారులు అందించాలని అన్నారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న అర్జీలను పరిశీలించి, పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య మహిళా, కంటి వెలుగు కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలోని ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, రిమ్స్ వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా ఉపాధి హామీ చట్టం కూలీలకు వడ దెబ్బకు గురికాకుండా షామియానా, తాగునీరు వసతి కల్పించాలని అన్నారు. మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు సిద్ధం చేయాలనీ అన్నారు. ఈ ప్రజావాణిలో పెన్షన్స్, భూసంబంధ సమస్యలు, ఉపాధి కల్పనా, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, తదితర సమస్యలపై అర్జీలను కలెక్టర్ స్వీకరించి వాటి పరిష్కారానికి ఆయా శాఖాధికారులకు పంపించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ఎన్.నటరాజ్, రిజ్వాన్ బాషా షేక్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, జడ్పీ సీఈఓ గణపతి, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ కిషన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి

● జిల్లా ఇన్‌చార్జీ గంగాధర్‌గౌడ్



నవతెలంగాణ-గుడిహత్నూర్

బీఆర్ఎస్‌ని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జీ గంగాధర్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని సీతాగొంది గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్.అంబేద్కర్, ఆదివాసీ పోరాట యోధుడు కుమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ఇన్‌చార్జీ గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. మండలంలోని పలువురు సీనియర్ నాయకులు కొందరు ఎమ్మెల్యే దృష్టికి తమ గురించి తప్పుగా చిత్రీకరించి తమ మనోభావాలను దెబ్బతీస్తున్నారని తమ సభలో చర్చించుకున్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీకి పట్టుకొమ్మలని వారికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటూ వారి అభివృద్ధికి దోహదపడుతుందని ఎవరు నిరుత్సాహానికి లోను కావద్దని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దేశ చరిత్రని మార్చే రోజులు వస్తున్నాయని 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలు దేశాన్ని మరింత వెనక్కి నెట్టేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డిబోజారెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యురాలు పెందూరు నీలాబాయి, బీఆర్ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్పే సోంబాయి, మండల కన్వీనర్ కరాడ బ్రహ్మానంద్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

● సూపర్‌వైజర్ శారద



నవతెలంగాణ-భైంసా

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద అన్నారు. సోమవారం తానూర్ మండల కేంద్రంలోని 4వ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ ముగింపు వేడుకల్లో పాల్గొని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటుందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషణ్ మాసం ముగింపు వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పోషక విలువలు గల ఆకు కూరలు, పండ్లు, చిరుధాన్యాలు, ప్రదర్శించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పోషకాహారాన్ని గర్భిణీ స్త్రీలు, బాలింతలు తప్పక తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సావిత్ర బాయి, మనిషా, సరస్వతీ, వందన, అనితా, మండలంలోని వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు రాణీ, గర్భిణులు, బాలింతలు, పోషకులు, పిల్లలు పాల్గొన్నారు.

బెంగాల్ వైద్యులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బేల

బెంగాల్ వైద్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ జనరల్ కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో బెంగాల్ వైద్యులు తెలిసి తెలియని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. మండలంలోని అమాయక ఆదివాసీ గిరిజనులకు తెలిసి తెలియని వైద్యంతో హైడోస్ మందులతో కూడిన వైద్యం చేస్తున్నారని ఆరోపించారు.

ఈ విషయంపైన పలుమార్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం ఆదిలాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి బెంగాల్ వైద్యులతో లోపాయికారి ఒప్పందం చేసుకొని వారిపైన ఎలాంటి చర్యలను తీసుకోవడం లేదని అన్నారు.

ఒకవేళ బెంగాల్ వైద్యులపైన చర్యలు తీసుకోని యెడల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఆదిలాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ముట్టడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మడావి చంద్రకాంత్, రాకేష్ బన్సుర్, విపిన్ రాక్రే, ఎండి అఖిల్ పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-అదిలాబాద్ అర్బన్

రెండు వారల క్రితం కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగాండ్ల వానతో మొక్కజొన్న, నువ్వుపంట, ధనియాలు, జొన్న పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. గత జులై, ఆగస్టులో రైతులకి ఒక లక్ష నాలుగు వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే అందులో 37,782 మందికి ఏలాంటి నష్టపరిహారం అందించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఖమ్మం సభలో ప్రస్తుత రబిలో వేసిన పంటకి ప్రతి ఎకరాకి పదివేల రూపాయల చొప్పున పరిహారం ఇస్తానని ప్రకటించారని గుర్తు చేశారు. రబితో పాటు ఖరీఫ్‌లో వేసే పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా మొత్తానికి 3 ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని వాపోయారు. కలెక్టర్ కలిసిన వారిలో రైతు స్వరాజ్యవేదిక నాయకులు కుమురం భీంరావు, పరుశురాం, శంకర్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి అల్లోల



నవతెలంగాణ-సారంగాపూర్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బీరవెల్లి, జామ్, స్వర్ణ వాగుపై రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. రైతులు పంట చేన్లకు వెళ్లేందుకు సౌకర్యంతో పాటు, బీరవెల్లి నుండి మండల కేంద్రానికి వచ్చి వెళ్లే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే రోడ్లకు, వంతెన నిర్మాణాలకు మహర్దశ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీటీసీ లయ కరుణా సాగర్‌రెడ్డి, పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు వెంకట్ రామ్‌రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, అడెల్లి ఆలయ చైర్మెన్ అయిటి చందు, ఎఎంసీ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేయాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని ప్రఖ్యాత బాబాపూర్ రాజరాజేశ్వర స్వామి ఆలయ చైర్మెన్‌గా ఉప్పుల సురేష్‌రెడ్డి నియమితులయ్యారు. రెండోసారి నియమితులైన ఆయన సోమవారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని నిర్మల్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కష్టపడి పని చేసి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ రఘు నందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తునికి రాజేశ్వర్, మహేష్, రవితేజ ఉన్నారు.

మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని జెడ్పీఎస్ఎస్ లక్ష్మణచాంద, జెడ్పీఎస్ఎస్ వడ్యాల్ పాఠశాలల్లోని పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. వడ్యాల్ పరీక్ష కేంద్రంలో 129 విద్యార్థిని విద్యార్థులకు గాను అందరూ హాజరయ్యారు. అలాగే లక్ష్మణచాంద పరీక్ష కేంద్రంలో 182 విద్యార్థిని విద్యార్థులకు గాను అందరూ పరీక్షకు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను మండల తహసీల్దార్ కవితారెడ్డి, మండల సబ్ ఇన్స్‌పెక్టర్ రాహుల్ గైక్వాడ్ సందర్శించారు. సిబ్బందికి సూచనలు చేశారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ డోంగ్రే మారుతి పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల కోఆప్షన్ సభ్యులు మీర్జా జీలానీ బేగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపీపీ కనక తుకారాంతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడానికి కృషి చేస్తున్న మండల కోఆప్షన్ సభ్యులు మీర్జా జీలానీ బేగ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మడావి భీంరావ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమాసే వెంకట్‌రావు, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ మసుద్, సామాజిక కార్యకర్త ఎండీ జునైద్, నాయకులు సూర వెంకటి పాల్గొన్నారు.

శివాజీ మహారాజ్ ఆదర్శ ప్రాయుడు

నవతెలంగాణ-నార్నూర్



శివాజీ మహారాజ్ ఆదర్శ ప్రాయుడని యూత్ సభ్యులు ఈరాలే గోపాల్, ఫడ్ రవీందర్ అన్నారు. సోమవారం తాడిహత్నూర్ గ్రామంలో లహుజీ సాల్వే యూత్ అధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 343 వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశం కోసం, స్వరాజ్య నిర్మాణం చేసి విదేశీ ఆక్రమణ జరగకుండా కులమత బేధాలు లేకుండా అందరితో కలిసి పోరాటం చేశారని అన్నారు. యూత్ సభ్యులందరూ మహారాజ్ జీవితానికి ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని అన్నారు. కార్యక్రమంలో యూత్ ప్రసిడెంట్ శుభం వాగ్మారే, యూత్ సభ్యులు సూర్యవంశీ శ్రీకాంత్, శషాంక్, దేవానంద్, రాజేష్, సర్వదే రాహుల్, ఉమాకాంత్, చంద్రకాంత్, కరణ్, సాయి, కృష్ణ, భజరంగ్ యూత్ సభ్యులు జితేందర్ జాదవ్ ఉన్నారు.

హనుమాన్ ర్యాలీకి పోలీసుల అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాబోయే హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లాలో జరిగే హనుమాన్ ర్యాలీలకు జిల్లా పోలీసుల అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హనుమాన్ ర్యాలీ నిర్వహణ కమిటీ సభ్యులు ముందుగానే సంబంధిత పోలీసు అధికారులకు ర్యాలీలో పాల్గొనే సభ్యుల సంఖ్య, ర్యాలీ పట్టణంలో ప్రయాణించే మార్గాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కచ్చితంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ర్యాలీలకు అనుమతి ఉంటుందని తెలిపారు. ర్యాలీలలో ఎటువంటి డీజేలకు అనుమతి లేదని, ర్యాలీని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఇతర మతాలను కించపరిచే వ్యాఖ్యలను, పాటలను ఏర్పాటు చేయకుండా నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లాలో ర్యాలీలు నిర్వహించే ప్రతి ఒక్క హనుమాన్ కమిటీ సభ్యులు పోలీసుల అనుమతిని తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

ఆలయానికి రిఫ్రిజిరేటర్ విరాళం

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

నిర్మల్ పట్టణానికి చెందిన తిరుమల నర్సింగ్ యజమాని డాక్టర్ రమేష్‌రెడ్డి సోమవారం ఖానాపూర్ పట్టణంలోని జంగల్ హనుమాన్ సాయిబాబ ఆలయానికి రిఫ్రిజరేటర్‌ను విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ప్రభుత్వాస్పత్రి వైద్యులు వేణుగోపాలకృష్ణ, మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, ఆలయకమిటీ సభ్యులు ఉన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 04 ఏప్రిల్ 2023

జీరో హార్మ్‌తో ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించాలి

నవతెలంగాణ-నస్పూర్

జనవరి నుంచి మార్చి మూడు నెలలు జీరో హార్మ్‌తో రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించడం గర్వకారణమని, అదే స్ఫూర్తితో జీరో హార్మ్ నినాదంతో ఎలాంటి ప్రమాదాలు తావివ్వకుండా వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించాలని ఆర్కే-5 మేనేజర్ అబ్దుల్ ఖాదీర్ అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా గని లక్ష్యాలను వివరిస్తూ సోమవారం ఆర్కే-5(బి) గనిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఎక్కువగా విధులకు గైర్హాజరవుతున్నారని, నాగాలు తగ్గించుకొని క్రమంగా విధులకు హాజరై ఉత్పత్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాంచందర్, ఇంజనీర్ సందీప్, అండర్ మేనేజర్ రాజమల్లు, హెడ్ ఓవర్మేన్ రాజా రమేష్, వర్క్ మెన్ ఇన్స్‌పెక్టర్(మెకానికల్) సత్యనారయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అక్కపల్లి గుడా చెందిన, బామండ్ల పెల్లి శ్రీనివాస్ అనే విశ్వబ్రాహ్మణ కార్మికునికి, కట్టర్ మెషిన్‌లో చేయి పడి, చేయి పూర్తిగా కట్ అవ్వడంతో ఆ పేద కార్మికుని కుటుంబానికి సోమవారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు కడారుల నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని అన్నారు. వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తిరుపతి పాల్గొన్నారు.

రోడ్డుకు రెండు వైపులా భూ సేకరణ జరపాలి

నవతెలంగాణ-హాజీపూర్

రోడ్డుకు రెండు వైపులా భూ సేకరణ చేపట్టాలని 63 జాతీయ రహదారి భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు విస్తరణలో భూములు, ఇండ్లు కోల్పోతున్న హాజీపూర్ మండలం గుడిపేట్ గ్రామ బాధితులు సోమవారం కలెక్టరేట్, ఎన్‌హెచ్ఏఐ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ జిల్లాలోని గూడెం నుండి క్యతనపల్లి వరకు 36 కిలోమీటర్ల మేర నిర్మించనున్న నాలుగు వరసల రహదారితో రోడ్డు వైపు వున్న విలువైన భూములు, ఇండ్లు కొల్పోవల్సి వస్తుందన్నారు. గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఇండ్లు కోల్పోయామని, అప్పుడు గుడిపేట్ జాతీయ రహదారి పక్కన భూములు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకుంటే ఇప్పుడు ఈ ఇండ్లు కూడా రోడ్డు వెడల్పులో పోవడంతో తీవ్రంగ నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఒకే వైపు ఎక్కువ ఫీట్లలో రోడ్డు విస్తరణ చేయడంతో కొందరు ఇండ్లు మొత్తం కోల్పోవాల్సి వస్తుందన్నారు. రోడ్డుకు ఇరువైపులా సమానంగా భూ సేకరణ జరపాలని కోరారు. న్యాయం కోసం పోరాటానికి ఎన్‌హెచ్ 63 బాధితుల సంఘం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కందుల రమేష్, బయ్య సంతోష్, బొడ్డు మల్లేష్, సురేష్, డా.రాజు, మల్లేష్, బాపు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి అప్రోచ్ రోడ్డు నిర్మించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయానికి నేషనల్ హైవే నుండి అప్రోచ్ రోడ్డు నిర్మించాలని హనుమాన్ భక్తులు, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లారు. సోమవారం జడ్పీటీసీ ఆధ్వర్యంలో జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్ బొర్కాడే హేమంత్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని కలిశారు. దీంతో వారు హైవే ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ హైవే రోడ్డు కావడంతో హనుమాన్ ఆలయానికి వెళ్లడానికి రహదారి లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ఆలయానికి అప్రోచ్ రోడ్డు నిర్మించాలని కోరారు. లేదా హైవే పైనుండి ప్రత్యేక ఫ్లైఓవర్ నిర్మించాలన్నారు. కలెక్టర్ స్పందిస్తూ అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని భక్తులకు ఇబ్బంది కాకుండా చూస్తానని తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆరో తేదీన నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకలకు రావాల్సిందిగా కమిటీ కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న, మురళీగౌడ్, ఆంజనేయగౌడ్, కేస్లాపూర్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

8న కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

నవతెలంగాణ-తాండూర్

అధికార పార్టీ ఆగడాలకు నిరసనగా ఈనెల 8న కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సత్యాగ్రహ దీక్ష, భహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూరం రవీందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం తాండూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బహిరంగ సభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖరే, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, రాష్ట్ర ఇన్‌ఛార్జి మానిక్‌రావు, జైరాం రమేష్, గోహిల్ చౌదరి, ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరం దామోదర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాపర్తి సుభాష్, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ మోమిన్ అలీ, సీనియర్ నాయకులు షేక్ అహ్మద్, సీనియర్ నాయకులు భీమ లింగయ్య పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యాబోధన అందించాలి

నవతెలంగాణ-కెరమెరి

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జడ్పీటీసీ సెడ్మకి ద్రుపత బాయి అన్నారు. సోమవారం మండలంలోని కేలిబి ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆమె మాట్లాడారు. పాటశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. పాఠశాల విధులకు సకాలంలో హాజరై పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

చలి వేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-తాండూర్

అభినవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ పూసాల ప్రణయ్ సోమవారం జడ్పీటీసీ బానయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా అభినవ సంతోష్ ప్రయాణికుల సౌకర్యార్థం దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మంచినీటితోపాటు నిమ్మరసం అంబలి రాగి జావా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సిరంగి శంకర్, సూపరిండెంట్ వేణుగోపాల్, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ సత్యనారాయణ, నాయకులు రాజన్న, పోచన్న, రమేష్, సంస్థ సభ్యులు రాజ్ కిరణ్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షునిగా పురేళ్ల నితీష్ నియామకం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పీడీఎస్‌యూ మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా పట్టణానికి చెందిన పురేళ్ళ నితీష్‌ను సోమవారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట రాజేష్ నియమనించారు. ఈ సందర్భంగా పురేళ్ళ నితీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తానని సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గుడిహత్నూర్

పేదల శ్రేయస్సు కోసమే కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం మండలంలోని రైతు వేదికలో 27 మందికి లబ్దిదారులకు కల్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. కేసీఆర్ కిట్, అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం, మహిళల సంరక్షణ కోసం షీటీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దీంతో రాష్ట్రంలో మహిళలు ఎంతో సంతోషంగా జీవనం గడుపుతున్నారని అన్నారు. స్థానిక సర్పంచ్ మాడావి ధనలక్ష్మీ, ఎంపీటీసీ కృష్ణవేణి, బీఆర్ఎస్ కన్వీనర్ కరాడ్ బ్రహ్మానంద్, జమీల్, అరుగుల సంతోష్ గౌడ్, పాటిల్ రాందాస్, కోల్బారి వినోద్ ఉన్నారు.

మహనీయుల జయంతులు ఘనంగా నిర్వహించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఏప్రిల్ నెలలో నిర్వహించే బాబు జగ్జీవన్ రావ్, మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ సహదేవరావ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, కుల సంఘాలతో అదరపు కలెక్టర్ రాజేశంతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్ రావ్, 11వ తేదీన నిర్వహించే మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, 14వ తేదీన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఇద్దరు మహనీయులు నేటి యువతకు ఆదర్శప్రాయులని అన్నారు. భావితరాలకు ఈ మహనీయుల చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని కుల సంఘాలు జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరారు. కాగజ్‌నగర్ డివిజన్



పరిధిలో కూడా వేడుకలకు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్ పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాల పోస్టర్ల విడుదల

జన్నారం : మండల కేంద్రంలో ఏప్రిల్ 8వ తేదీన ఆర్ఆర్ఎస్ కన్వెన్షన్ హాల్ వేదికగా తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహనీయుల జయంతి వేడుకలకు సంబంధించిన ఆ సంఘం నాయకులు పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిని ప్రసాద్ నేత మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల వేడుకలను ఒకే వేదిక మీదుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకునే వేదికగా, వారి ఆశయాల కొనసాగింపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నరు. కార్యక్రమానికి విద్యావంతులు, ప్రజాప్రతినిదులు, ఉపాధ్యాయ సంఘాలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అలాగే ప్రధాన వక్తలుగా ప్రొఫెసర్ జాడి మునలయ్య, చీఫ్ ఇంజనీర్ ముడిమడుగుల శంకర్, ఐడీఏ పీఓ ప్రకాష్ రాథోడ్ హజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలు తెలంగాణ నేతకాని విద్యార్థి సంఘం సలహాదారులు డా.దుర్గం శంకర్, బోర్లకుంట దీపక్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గం వినోద్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జనుగురు ప్రశాంత్, రాష్ట్ర నాయకులు రామటంకి శివకార్తీక్, సాయిని సాయికుమార్, దుర్గం అంబేద్కర్, జాడి దుర్గాప్రసాద్, రాజకుమార్, దుర్గం వెంకటేష్ పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య అభివృద్ధే లక్ష్యం

- జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

నవతెలంగాణ-జైనూర్



మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ ఆధ్వర్యంలో నూతనంగా మహిళా కష్టం హైరింగ్ సెంటర్, నూతనంగా వచ్చిన ట్రాక్టర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధించిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ఎన్నో మంచి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆర్థికంగా స్వయం ఉపాధి క్రింద అభివృద్ధి కోసమే మహిళలకు శ్రీనిధి ద్వారా ప్రత్యేక రుణాలు అందించి అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధిలో ముందుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలకేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలను ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. అందులో భాగంగా జైనూర్ మండలంలోని మహిళా సమాఖ్య అభివృద్ధి అధికారి ఏపీఎం సుజాత ఆధ్వర్యంలో మహిళలను రుణాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎంతో కృషి చేస్తున్నారని ఏపీఎం పనితీరును ప్రశంసించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సురేందర్, ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మోతుబాయి, కార్యదర్శి సుమిత్ర, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, కెరమెరి జడ్పీటీసీ దుర్పతాబాయి, మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్, సిర్పూర్(యు) ఏపీఎం వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ రుక్మయ్యబి, స్థానిక సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు జాడి రవీందర్, అబ్దుల్ కబీర్, సీసీలు గుణవంత్, జీలపెల్లి గణేష్ పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ధరణి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి అధికారులతో ధరణి ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని 33 మాడ్యూల్స్ ద్వారా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను అనుసరించి పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. ధరణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి జిల్లాను ముందంజలో ఉంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ధ్రువపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనలను అనుసరించి త్వరగా జారీ చేసేందుకు తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎఫ్-లైన్, కళ్యాణ్‌లక్ష్మి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పేరు, విస్తీర్ణం సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను రికార్డుల ప్రకారంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వాటిపై పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో ఫోటో డూప్లీకేట్ ఓటర్లను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని దీనికోసం ఓటర్ జాబితాను పరిశీలించాలన్నారు. జీవో నెంబర్ 59 కింద వచ్చిన దరఖాస్తులకు సంబంధించి మొదటి విడత మొత్తాన్ని చెల్లించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్ పాల్గొన్నారు.

వైన్స్ షాపులో దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

నవతెలంగాణ-కాసిపేట



కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టేషన్ పెద్దనపల్లిలోని ఆర్ఎస్ వైన్స్‌లో దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు, ఒకరు పరారీలో ఉన్నట్లు మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కాసిపేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలోని శ్రీరామ్‌నగర్ కాలనీ సుల్తానాబాద్‌కు చెందిన మహమ్మద్ సమీర్, బండారికుంటకు చెందిన అబ్దుల్ షాకీబ్, ఎండీ గౌస్ అనే ముగ్గురు గత నెల స్టేషన్ పెద్దనపల్లిలోని వైన్స్‌లో సీసీ కెమెరాలను ధ్వంసం చేసి షెటర్ తాళాలు పగల గొట్టి లోపలికి ప్రవేశించి రూ.20 వేల నగదు, రెండు ఫోన్లు, లిక్కర్ బాటిళ్ల దొంగలించారు. చోరీ సొమ్మును ముగ్గురు పంచుకోగా గౌస్ కరీంనగర్‌కు వెళ్తున్నాని మహమ్మద్ సమీర్, అబ్దుల్ షాకీబ్ అనే ఇద్దరు మరో సారి దొంగతనానికి రెక్కీ నిర్వహించేందుకు బెల్లంపల్లి వైపు రాగా సోమగూడెం వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానంతో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. దొంగతనానికి ఉపయోగించిన స్కూటీ, ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు మహమ్మద్ సమీర్, అబ్దుల్ షాకీబ్ అనే ఇద్దరి అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు వివరించారు. మరో నిందితుడు గౌస్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

కార్పెంటర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార, కార్పెంటర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార, కార్పెంటర్ల సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లందుల కృష్ణమాచారి అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మనులకు పనులు లేక, ధరలు పెరిగి నానా ఇబ్బందులు పడుతూన్నారన్నారు. కార్పొరేట్ జువెలర్ వల్ల స్వర్ణకా రులు, అటవీ శాఖ దాడుల వల్ల కార్పెంటర్స్ బతుకు భారమై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు సేసి కార్పొరేషన్‌లో రూ.2000వేల కోట్లు నిధులు కేటాయించి, బ్యాంకు ద్వారా రుణాలు, ఆధునిక పనిముట్లు ఉచితంగా ఇవ్వాలన్నరు. 50 సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మనులకు రూ.3000 పింఛన్ ఇవ్వాలన్నారు. ఇండ్లు లేనివారికి డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయాలన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ మాలిదశ ఉద్యమంలో అసువులు బాసిన కాసోజు శ్రీకాంత చారి జయంతులు, వర్ధంతులు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నరు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్, కోశాధికారి ముమ్మడి రమేష్ ఉపాధ్యక్షులు సత్యం, తునికి బుమయ్య వేగ్యారాపు ఆనందం, రాము, సాయి పాల్గొన్నారు.

తొలిపోరాట యోధుడు దొడ్డి కొమురయ్య



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ సాయుదపోరాట రైతాంగ వీరుడు, తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, రాజేశంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గడ్డ పోరాటాలకు పెట్టింది పేరని దానికి నిదర్శనమే దొడ్డి కొమురయ్య పోరాటం అన్నారు. హైదరాబాద్ నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన 1946-48 మధ్య కాలాన్ని తెలంగాణ విమోచనోద్యమముగా పిలుస్తారని అన్నారు. అప్పుడు నిజాంకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు వచ్చాయని తెలిపారు. అటువంటి మహానుభావులు స్ఫూర్తితో కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించాడని అన్నారు. అటువంటి వ్యక్తికి తెలంగాణ ప్రజలు రుణపడి ఉండాలన్నారు. దొడ్డి కొమురయ్య లాంటి పోరాట యోధులను తమ ప్రభుత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సత్యనారాయణరెడ్డి, సర్పంచులు భీమేష్, శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సుంకరి మంగపెంటయ్య, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపం లేని సమాజాన్ని నిర్మించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ సహదేవరావ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పౌష్టికాహార లోపం లేని సమాజాన్ని నిర్మించాలని దానికోసం రూపొందించిన పోషణ పక్వాడ్ పకడ్బందీగా అమలు చేయాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావ్ అన్నారు. పోషణ మాసం ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమతుల్యమైన పౌష్టికాహారాన్ని అందించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. పోషకాహార లోపం కారణంగా చిన్నారుల ఎదుగుదలలో ఆటంకం ఏర్పడుతుందని, గర్భిణులలో పోషకాహారలేమితో తక్కువ బరువు ఉన్న పిల్లలు జన్మిస్తారని తెలిపారు. బాలింతలు, కిశోర బాలికలలో రక్తహీనత లోపం తగ్గించడమే లక్ష్యంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజేయాలన్నారు. చిరుధాన్యాలు పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మిల్లెట్ బండి ప్రారంభం

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన మిల్లెట్ బండిని కలెక్టర్ ప్రారంభించారు. దీనిలో రాగి ఇడ్లీ, రాగి దోశ, రాగి జావా, రాగి అంబలి ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సావిత్రి పాల్గొన్నారు.